# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శుక్రవారం | 4 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 3




## రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

2

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తి దొడ్డి కొమురయ్య



## జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదిలాబాద్‌లో ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి

ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 3, (ప్రజా జ్యోతి) తెలంగాణ కు స్వేచ్ఛా వాయు వులు ప్రసాదించిన మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి స్ఫూర్తి దొడ్డి కొము రయ్య అని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా కొని యాడారు.శ్రీ దొడ్డి కొమురయ్య జయం తి సందర్భంగా కలెక్టరేట్ సమా వేశ మందిరంలో గురువారం దొడ్డి కొమురయ్య చిత్ర పటాని కి పూల మాల వేసి ఘనంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా నివా ళు లర్పించారు.ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, బా నిస బంధాల నుంచి, వెట్టి చాకి రి విముక్తి కోసం నడుం బిగించి తెలంగాణ సాయుధ పోరాటం లో వీరమ-రణం పొందిన తొలి అమరుడు

..మిగతా 2లో



### కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని కలిసిన

## ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

బాసర టు మాహుర్ జాతీయ రహదారి నిర్మాణానికి నిధులు ఇవ్వండి

ముధోల్ నియోజక వర్గానికి సి. ఐ. ఆర్. ఎఫ్. నిధులు ఇవ్వాలని వినతి

బాసర వంతెన వద్ద ఆత్మహత్య నివారణకు రక్షణ కంచె ఏర్పాటు చేయండి

ఢిల్లీలో కేంద్రమంత్రితో ఎమ్మెల్యే

2

### ఆర్జీయూకేటీలో న్యాక్

## సన్నాహక సమావేశం

దిశానిర్దేశం చేసిన వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్



2

## రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

**ప్రజాజ్యోతి ఏప్రిల్ 3(చెన్నూర్)** రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్ కోటపల్లి పోలీస్ స్టేషన్లో పలువురు రౌడీ షీటర్లను హెచ్చరించారు. కోటపల్లి పోలీస్ స్టేషన్ లో చెన్నూర్ రూరల్ సర్కిల్ లో పరిది లో గల కోటపల్లి, నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిది లోని రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెదిలి మంచిపేరు తెచ్చుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనకూడదని, గ్రామాల్లో జరిగే ప్రతి విషయాన్ని పోలీస్ లకు తెలియజేయాలని పేర్కొన్నారు. చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలలో పాల్గొనకూడదని ఎటువంటి కేసుల్లోనైనా పాల్గొంటే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి, నీల్వాయి ఎస్సైలు రాజేందర్, శ్యామ్ పటేల్ పాల్గొన్నారు.

## ఆర్జీయూకేటీలో న్యాక్ సన్నాహక సమావేశం

### దిశానిర్దేశం చేసిన వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్

**బాసర ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి)** బాసర ఆర్జీయూకేటీలో నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (%చీూూజ%) మూల్యాంకనానికి సంబంధించిన సన్నాహక సమావేశం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఎ. గోవర్ధన్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశానికి %ూూణ, చూూ%, అసోసియేట్ డీన్లు, అధ్యాపక వర్గ సభ్యులు హాజరై, %చీూూజ% సమీక్ష కోసం అవసరమైన ఏర్పాట్లు, ప్రణాళికలను చర్చించి ఖరారు చేశారు. ప్రొఫెసర్ గోవర్ధన్ న్యాక్ అక్రిడిటేషన్ ప్రక్రియను నిర్ధారించడానికి అధ్యాపకులను వివరాలతో సంసిద్ధులు కావాలని సూచించారు. యూనివర్శిటీ అకడమిక్, పరిపాలనా, మౌలిక సదుపాయాల ప్రమాణాలను మెరుగుపరచేందుకు అధ్యాపకులకు అవసరమైన సూచనలు అందించారు. NAAC అక్రిడిటేషన్ విద్యాసంస్థలకు నాణ్యత ప్రమాణాలను పెంపొందించేందుకు, విద్యా వ్యవస్థలో ఉత్తమ మార్గదర్శకాలను స్థాపించేందుకు ఒక ముఖ్యమైన అంశంగా మారింది. ఆర్జీయూకేటి విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందించేందుకు కట్టుబడి ఈ NAAC మూల్యాంకన ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటోంది తెలిపారు. ఆర్జీయూకేటీ నాణ్యమైన విద్యను అందించడంలో అంకితభావంతో ఉంది. పరిశోధన, కొత్త ఆవిష్కరణలకు ప్రాధాన్యతనిస్తూ, విద్యార్థులకు ఒక మెరుగైన భవిష్యత్తును అందించడానికి కృషి చేస్తోందని వెల్లడించారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి పలు నూతన కోర్సులను ఏర్పాటు చేయడానికి ఆలోచన చేస్తున్నట్లు వివరించారు. విశ్వవిద్యాలయాన్ని అన్ని రంగాల్లో ముందుంచేందుకు కృషి చేస్తున్నామని అందులో అధ్యాపకుల పాత్ర ఎనలేనిదని అంశాన్ని ప్రస్తావించారు. కార్యక్రమంలో ఓఎస్డి ప్రొఫెసర్ మురళీధర్షన్ ఏవో రణధీర్ అసోసియేటెడ్ డాక్టర్ విటల్, డాక్టర్ మహేష్, డాక్టర్ చంద్రశేఖర్, హెచ్ఓడిలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తి

# దొడ్డి కొమురయ్య





**మొదటి పేజీ తరువాయి...**

దొడ్డి కొమురయ్య అని అన్నారు. నైజాం కుట్రల తో చిందిన దొడ్డి కొమరయ్య ర క్తంతో తెలంగాణ రక్త సిక్తమైంద ని, బాంచెన్ దొర కాల్ మొక్తా అంటూ దొర పెత్తనంలో నలిగి న వాళ్లను బందూకులు చెత బట్టి పోరాడే దిశగా నడిపించి న ధీరుడు కొమురయ్య అని కొనియాడారు.దాష్టికాలను భ రించలేక, నిజాం పాలన సమ యంలో నల్గొండ జిల్లాలో భా గంగా ఉన్న కడివెండిలో పేద లు, సామాన్యుల బతుకులు, భూమి, పంట, పశువులు, పా రే నీళ్లపైనా జనాలకు హక్కు లు ఉండేవి కావు. పటేల్, ప ట్వారీల దుర్మార్గాలతో ప్రజలు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో పాలకుర్తి మండ లం విస్నూర్ గ్రామాన్ని కేంద్రం గా చేసుకొని ప్రజలతో వెట్టిచా కిరి చేయించుకుంటూ ప్రజల మాన, ప్రాణాలతో చెలగాటా లకు కడవెండిలో నిజాం నిరం కుశ పాలనను వ్యతి రెకిస్తూ దాష్టికాలకు స్వస్తి పలికేందుకు పీడిత ప్రజలు ఎర్ర జెండా నీడ లో పోరు బాట పట్టారు. భూ మి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ఆనాడు కడవెండి లో అంకురార్పణ జ రిగిన పోరాట చరిత్ర ప్రపంచం లోని పీడిత ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిల్చింది. 19 సంవ త్సరాల వయసులో 1946 జూలై 4 న గ్రామంలో ర్యాలీ ని ర్వహిస్తూ ఆంధ్ర మహాసభకు జై అంటూ నినాదాలు చేసే క్ర మంలో కాల్పులు జరిపిన క్ర మంలో ముందు వరుసలో ఉ న్న కొమురయ్య పొట్టలో బుల్లె ట్లు దుసుకెళ్లాడంతో ఆ మహా నీయుడు నేలకొరిగాడు. తెలం గాణకు స్వేచ్ఛా వాయువులు ప్రసాదించిన మహత్తర తెలం గాణ రైతాంగ సాయుధ పోరా టానికి స్ఫూర్తిని రగిలించిన దొ డ్డి కొమురయ్య అని కొనియా డారు. దొడ్డి కొమురయ్య అమ రత్వం తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచిందన్నారు .ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ యువరాజ్, ఆర్ డి ఓ వినోద్ కుమార్, వెనుకబడిన తరగతు ల అభివృద్ధి శాఖ అధికారి రాజలింగు, గొల్ల కురుమలు సంఘ నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొ న్నారు.

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని కలిసిన

# ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

### బాసర టు మాహూర్ జాతీయ రహదారి నిర్మాణానికి నిధులు ఇవ్వండి
### ముధోల్ నియోజక వర్గానికి సి. ఐ. ఆర్. ఎఫ్. నిధులు ఇవ్వాలని వినతి
### బాసర వంతెన వద్ద ఆత్మహత్య నివారణకు రక్షణ కంచె ఏర్పాటు చేయండి
### ఢిల్లీలో కేంద్రమంత్రితో ఎమ్మెల్యే



**బాసర ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి)** ముధోల్ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా దేశ రాజధాని ఢిల్లీలో ఉన్న ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ గురువారం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ని కలిశారు. మొన్న అసెంబ్లీ సమావేశాల్లో బాసర నుండి మహూర్ కు జాతీయ రహదారి కీ అనుసంధానం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలు పంపాలని కోరిన విషయం విధితమే. అందులో భాగంగా జాతీయ రహదారి నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. ముధోల్ నియోజకవర్గం లో రోడ్ల అభివృద్ధికి పెద్ద మొత్తంలో సిఐఆర్ఎఫ్ నిధులు కేటాయించాలన్నారు. అదేవిధంగా బాసర వంతెన ఆత్మహత్యలకు నిలయంగా మారిన తరుణంలో నిధులు కేటాయించి రక్షణ కంచె ఏర్పాటు చేయాలన్నారు. ఎమ్మెల్యే తో పాటు కేంద్ర మంత్రిని కలిసిన వారిలో బిజెఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎంపి. నగేష్,అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు. ఉన్నారు.



## ఆలయ సూపర్డెంట్ చేతుల మీదుగా ఫ్రిడ్జ్‌కు పూజలు

బాసర ఏప్రిల్ 3 (ప్రజాజ్యోతి) నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయానికి హైదరాబాద్ కు చెందిన డాక్టర్. జానకి రామ్ రెడ్డి తన మొక్కుబడిగా అమ్మవారికి ఫ్రిజ్ ను విరాళంగా అందజేశారు. దేవస్థానం సూపర్డెంట్ శివరాజ్ చేతుల మీదుగా అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. విరాళం ఇచ్చిన డాక్టర్.రామ్ రెడ్డి కుటుంబ సభ్యుల గోత్ర నామాలతో వేద మంత్రోచ్ఛరణాల మధ్య ఆలయ స్థానాచార్యులు ప్రవీణ్ పాటక్,ముఖ్య అర్చకులు.మదన్ దీక్షిత్, వేదపండితులు నవీన్ శర్మ ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా శివరాజ్ మాట్లాడుతూ భక్తులు అమ్మవారి కృపా కటాక్షాల వల్ల వస్తు రూపేనా ధన రూపేనా దేవస్థానం కు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

# కన్నెపల్లి పోలీస్ ఆధ్వర్యంలో నకిలీ విత్తనాలపై అవగాహన

మంచిర్యాల జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి):రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్ ఉత్తర్వుల మేరకు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ఆదేశాలతో కన్నెపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సుర్జాపూర్ గ్రామంలో పోలిస్, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో అక్కడి రైతులకు నకిలీ పత్తి విత్తనాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు వాడడం వల్ల భూమి యొక్క సారవంతం కోల్పోయి రానున్న రోజుల్లో పంట యొక్క దిగుబడి తగ్గుతుందని, అదేవిధంగా పర్యావరణం పై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందనీ, ఈ నకిలీ విత్తనాలు వాడటం వల్ల రెండు మూడు క్వింటాళ్లు అధిక లాభం వస్తుందని ఆశపడితే మొదటికే మోసం జరిగి పంట పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉందని తెలియజేశారు. నకిలీ విత్తనాలు వాడి పంట నష్టపోయినట్లు అయితే ప్రభుత్వం నుండి మీకు ఎలాంటి నష్టపరిహారం అందించడం జరగదు అని హెచ్చరించారు నకిలీ పత్తి విత్తనాలు ఎట్టి పరిస్థితుల్లో వాడకూడదని ఒకవేళ గుట్టుచప్పుడు కాకుండా దొంగ చాటున వీటిని పంట పొలాల్లో ఉపయోగిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి,కన్నెపల్లి సబ్ ఇన్స్పెక్టర్ గంగారాం, కన్నెపల్లి మండల వ్యవసాయ అధికారిని సాయితో పాటు గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.



## ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను
# ఆదర్శంగా తీసుకోవాలి



**వాంకిడి, ఏప్రిల్ 03(ప్రజాజోతి)** కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం లోని సమసమాజ స్థాపన కోసం కృషి చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ ను జిల్లా ప్రజలు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని బౌద్ధ మతం గురు భాంతే భరద్వాజ్ ,భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు, అశోక్ మహుల్కర్ లు అన్నారు.గురువారం జేత్వాన్ బుద్ధ విహార్ లో నిర్వహించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ 345వ వర్ధంతి కార్యక్రమానికి హాజరై మాట్లాడారు.హైందవ రాజ్య స్థాపన కోసం మరాఠా సామ్రాజ్యం విస్తరించడాని,అందరికీ సమాన హక్కులు కల్పించాడని వారు అన్నారు.శివాజీ మహారాజ్ రాజ్యంలో ఆడవారికి అధిక ప్రాధాన్యతను ఇవ్వడం జరిగిందని,జిజియ బాయి ఆధ్వర్యంలో యుద్ధ నైపుణ్యం నేరుచు కొన్న శివాజీ మొఘల్ చక్రవర్తులను ధీటుగా ఎదురు కొన్నా విషయాన్ని నేటి యువత గ్రహించాలని వారు కోరారు. ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ 345వ వర్ధంతి భారతీయ బౌద్ధ మహా సభ,అంబేద్కర్ సంఘం, సిద్దార్థ యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం జేత్వాన్ బుద్ధ విహార్ లో ఛత్రపతి శివాజీ మహారాజ్ 345వ వర్ధంతి నీ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో అరె సంఘం జిల్లా అధ్యక్షుడు బుట్పల్లి జై రాం,భారతీయ బౌద్ధ మహాసభ మండల అధ్యక్షులు జైరాం అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షుడు దుర్గం హందరాజ్,సమాజ అధ్యక్షులు విలాస్,రాజేంద్ర ప్రసాద్,నాయకులు శ్యామ్ రావు దిండుజి దుర్గె,విఠల్,రోషన్,విజయ్,హీర్షన్,మనోజ్,అరుణ్,రమేష్, రాజేశ్వర్,నాయకురాలు కమల బాయి,ఇంద్రభాయి,గంగుబాయి తదితరులు పాల్గొన్నారు.

## వాంకిడి మండల కేంద్రంలో
# జై బాపు జై భీం జై సంవిధాన్ యాత్ర

**వాంకిడి, ఏప్రిల్ 03( ప్రజా జ్యోతి )** రాజ్యాంగ ఫలాలు పొందడం ప్రతి పౌరుడి హక్కు..ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు విశ్వప్రసాద్ రావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నారాయణ అన్నారు దేశంలోని పౌరులందరికీ రాజ్యాంగ ఫలాలు అందాలని,బీజేపి మతాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయం చేస్తూ,రాజ్యాంగాన్ని అవహేళన చేస్తుందని వారు అన్నారు మాడొకర్ అనిల్, గుర్నూలే మెంగజీ,దుర్గం జీవన్, జాడి సునీల్ కుమార్, వాడ్గురే సంతోష్, హనుమతు,చూనరకర్ శివాజీ, బోటేపెల్లి జైరాం, వాడై పండు, మస్సానే బాపూరావు,బెండరే మోతిరం,మండోకర్ మాలయ్య,గుర్నూలే ఆనంద్ రావు, మొహర్లే తిరుపతి, మండదే హన్మంత్, కొలె సదాశివ్, నీకోరే సంతోష్, కుర్సెంగ్ గంగారాం, నైతం ఏసుదాస్, మార్పత్తి సీతారాం,సిదం ఎస్ సోనేరావు, సిదమ్ సురేష్, భీం రావు, పండు, సామెల రమేష్, కొలె పత్రు,సిడం భీం రావు, తదితరులు పాల్గొన్నారు.





## ఆసిఫాబాద్ జిల్లాలో అకాల వర్షం రైతులకు నష్టమే

**ఆసిఫాబాద్ రూరల్: ఏప్రిల్ 03 ప్రజాజ్యోతి ప్రతినిధి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో గురువారం అకాల వర్షం కురిసింది. ఎండల వేడితో ప్రజలు సతమతమవుతున్న సమయంలో గురువారం మారిన వాతావరణం కాస్త ఉపశమనం కలిగించిందని.అనొచ్చు.ద్రోణి ప్రభావంతో తెలంగాణ, కోస్తా, మహారాష్ట్ర మీదుగా ఉపరితల ఆవర్తనం కారణంగా కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. జిల్లాలో భారీ వర్షం కురిసింది. అలాగే దీని ప్రభావంతో వాంకిడి మండలంలోని సరండి, బెండార.తదితర పలు మండలాల్లో,గ్రామాల్లో చల్లని వాతావరణం నెలకొంది.కానీ రైతులకు మాత్రం నష్టం వాటిల్లిందని.రైతులు ఆందోళన చెందుతున్నారు.ఉరుములు, మెరుపులతో వర్షం కురువగా జొన్న చెనిగలు, గోధుమ, జొన్న. ఇతర పంటలు అకాల వర్షాలతో నష్టపోతున్నామని. రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో మరో 3 రోజులు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ఆరెంజ్ అలర్ట్, జారీ చేసింది.నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతన్నలు కోరుతున్నారు.

## రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ షురూ

**మామడ ఏప్రిల్ 3 (ప్రజాజ్యోతి)** మామడ మండలంలోని పొన్కల్ గ్రామంలో రేషన్ షాపులో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని డీలర్ మౌలానా లబ్ధిదారులకు సమభ్యాన్ని పంపిణీ చేశారు. రాష్ట్రంలో పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని , దారిద్ర రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం అందడం చాలా సంతోషంగా ఉందని ప్రజలు ప్రభుత్వానికి హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో డీలర్ మౌలానా, మంగు లింగన్న, రెడ్డి నర్సారెడ్డి, కటకం సుదర్శన్, కొండ రాజు, భూమేశ్వర్, శ్రీహరి, నరేందర్, శ్రీనివాస్, నారాయణతో పాటు గ్రామ ప్రజలు ఉన్నారు